# నీ సంకటములన్ని కుదర్చబడాలంటే?

"ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు" కీర్తన 103:3

సంకటములు = రోగములు. రోగాలు వచ్చుటకు అనేక కారణాలు కలవు, అయితే అది ఎంతటి రోగమైనా దేవాధి దేవుడు నయం చేయగలడు.

## యేసులో ఉన్న ప్రత్యేకత

- అన్ని రోగములను నయం చేయగల సమర్థుడు. మత్తయి 4:22 - 25 2.
- అన్నివేళల్లో అందుబాటులో వుండే సమర్థుడు. కీర్తన 121:4, యిర్మీయా 33:3 3.
- అందరిపట్ల జాలి, ప్రేమ, కరుణ, శ్రద్ధ చూపగల సమర్థుడు. మత్త. 14:36, లూకా 6:18.
- ఆత్మీయరోగమైనా, శారీరక, మానసిక, పాపరోగమైనా బాగుచేయగల ఒకే ఒక సమర్థుడు. కీర్తన 103:3, మార్కు 2:11, 12, కీర్తన 34:1, మార్కు 2:5.

## నీ రోగం నయమవ్వాలంటే

### 1. పాపము విడిచిపెటాలి. కీరన 38:3, యోహాను 5:14

- పాపము నీ చేతిలో నుండుట చూచి నీవు దాని విడిచినయెడల. యోబు 11:14
- చెడుతనము విడిచిపెట్టుము. సామె. 3:7
- పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. 1యోహాను 3:4

### 2. హృదయము సరైనదిగా వుండాలి. మత్తయి. 13:15, యెష 6:10

- హృదయము అన్నిటికంటే మోసకరమైనది. యిర్మీయా 17:9
- హృదయమును దేవునికి యివ్వవలెను. సామె. 23:26
- హృదయమును పరిశుద్ధపరచుకొనవలెను. యాకోబు 4:6
- హృదయమును భద్రముగా కాపాడుకొనవలెను. సామె. 4:23

### 3. ఒకనికొరకు ఒకరు ప్రార్ధన చేయాలి. యాకోబు 5:16

- మీరొకని నొకడు ప్రేమింపవలెననుటయే నా ఆజ్ఞ. యోహాను 15:12
- విసుకక నిత్యము ప్రార్ధన చేయుచుండవలెను. లూకా 18:1
- అతని పెదవుల నుండి వచ్చిన ప్రార్ధన. కీర్తన 21:2

## 4. దేవునికి మొర్రపెట్టాలి.కీర్తన 30:2, II రాజులు 20:5

- ఇశ్రాయేలు మిక్కిలి భయపడి మొర్రపెట్టిరి. నిర్గమ 14:10
- యెహోవా మీ మొర్రను లక్ష్యపెట్టలేదు. ద్వితీ. 1:45
- నిజముగా మొర్రపెట్టువారికి. కీర్తన 145:18
- మొర్రపెట్టినపుడు సమీపంగా. ద్వితీ. 4:7.

## 5. విశ్వాసముంచాలి. మత్తయి 13:15; 8:13; యోహాను 11:11

- విశ్వాసమూలము కాని ప్రతిదీ పాపమే. రోమా. 14:23
- మా విశ్వాసము వృద్ధి పొందించుమని. లూకా 17:5
- లోకమును జయించిన విజయము మన విశ్వాసమే. 1యోహాను 5:4
- మీరు విశ్వాసము కలిగి సందేహింపక అడుగవలెను. మత్త. 21:21